క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ బలోపేతానికి పాటుపడాలి



సత్యకృష్ణను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ తోట, రాజుబాబు తదితరులు

మండపేట: డాక్టర్ సెల్ జిల్లా కన్వీనర్‌గా జిల్లాలో పార్టీ బలోపేతానికి పాటు పడాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వైఎస్సార్ సీపీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్‌గా నియమితులైన చోడే సత్యకృష్ణ శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ తోటను మర్యాద పూర్వకంగా కలిశారు. తన నియామకంపై ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యకృష్ణను ఎమ్మెల్సీ తోట, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు, మున్సిపల్ విప్ పోతంశెట్టి ప్రసాద్ తదితరులు అభినందించి, సత్కరించారు. సొసైటీ చైర్మన్ పెంకే గంగాధర్, పట్టణ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, మండల కన్వీనర్ పిల్లా వీరబాబు, దేవస్థానం చైర్మన్ సూరంపూడి సత్యప్రసాద్, పార్టీ నాయకులు దుగ్గిరాల రాంబాబు, తాడి రామారావు, దాసరి సత్యనారాయణ, శీలామంతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన

కె.గంగవరం: మండలంలోని దంగేరు గ్రామ పంచాయతీ శివారు కూనిమిల్లిపాడులో శనివారం నిర్వహించిన మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాష్ట్ర స్థాయి పశువైద్యుల శిక్షణా కేంద్రం మండపేట వారి సహకారంతో నిర్వహించిన ఈ పశువైద్య శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పశువైద్య శిబిరంలో కూనిమిల్లిపాడు, చిట్టూరివారిపాలెం, గెద్దాడవారిపాలెంకు చెందిన సుమారు 46 మంది పాడి రైతులకు చెందిన 84 పశువులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ పంపన నాగమణి, సర్పంచ్ కొప్పిశెట్టి రమణ, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్, మండపేట ఏడీ బీవీవీ సత్యనారాయణ, రామచంద్రపురం ఏడీ రామకృష్ణ, పశువైద్యులు జీవీ ప్రసాద్, కృష్ణార్జునరావు, సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లోకేష్‌పై పోలీసులకు ఫిర్యాదు



సత్యకృష్ణను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ తోట, రాజుబాబు తదితరులు

మండపేట: రాష్ట్రంలో అలజడులు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కుట్రలు చేస్తున్న టీడీపీ కార్యదర్శి నారా లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని రూరల్ ఎస్‌ఐ బి. శివకృష్ణకు వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, కేశవరం సొసైటీ చైర్మన్ ముక్కపాటి శ్రీనివాస్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్నబాబు మాట్లాడుతూ కేసులున్న టీడీపీ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తామని పార్టీ కార్యకర్తలను లోకేష్ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా రూరల్ కన్వీనర్ బందెల సాయిరాం, పార్టీ నాయకులు తోరం పెదకాపు, అల్లంపల్లి కిశోర్, అద్దంకి రమణ, తొరం పెద్దకాపు, లంక దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భాషోత్సవ పోటీలు

రాయవరం: ఈ నెల 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. సీనియర్స్, జూనియర్స్ విభాగంలో వ్యాసరచన, పద్యధారణ, మంచి దస్తూరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బహుమతులను 29న గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఇవ్వనున్నట్లు తెలుగు పండితులు డీఎన్ సుధాకర్, డి.సుబ్బారావు, ఆర్.కృష్ణకిరణ్, పి.లోవరాజు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఎమ్మెల్సీ సాబ్జి పరామర్శ

కపిలేశ్వరపురం: వాకతిప్ప పాఠశాల్లో తేలు కుట్టి మృతి చెందిన కోరుమిల్లి విద్యార్థి అభిలాష్ కుటుంబాన్ని శనివారం పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పరామర్శించారు. విద్యార్థి తల్లిదండ్రులు వై.ప్రసాద్, శ్రీదేవిలను ఓదార్చారు. తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో ఆ కుటుంబానికి జరిగిన నష్టాన్ని మానవత్వంతో ఆలోచించి ప్రభుత్వం బాధ్యతగా ఆదుకోవాలన్నారు. అందు కోసం విద్యార్థి అభిలాష్ కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్‌లో ఉపాధి అవకాశం కల్పించాలంటూ అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సీసీకి ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ వినతి పత్రాన్ని అందజేశానన్నారు. అనంతరం తేలుకుట్టిన పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఆయన వెంట యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిబసు, రాష్ట్ర కార్యదర్శి డీవీ రాఘవులు, సహాధ్యక్షులు పి.సురేంద్ర ఉన్నారు.

రాష్ట్ర ప్రగతిలో మహిళలే కీలకం



ఆహా క్యాంటీన్, మహిళా అర్బన్ మార్కెట్‌లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వేణు

రామచంద్రపురం: రాష్ట్రం ప్రగతి పథంలో పురోగమించాలంటే మహిళలే కీలకమని ప్రభుత్వం మహిళాభివృద్ధి సాధికారత కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్, మహిళా అర్బన్ మార్కెట్‌లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి వేణు శనివారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి వేణు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా తీర్చి దిద్దే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే మెప్మా సంస్థ ద్వారా మహిళాభివృద్ధికి పలు కార్యక్రమాలను రామచంద్రపురంలో చేపట్టామన్నారు. మహిళలు స్వయం శక్తితో తమ వృత్తి నేపథ్యంతో ఎదగాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ పంపు గోవిందరాజు, మున్సిపల్ కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, టౌన్ మెప్మా కోఆర్డినేటర్ ఒ.మంగాదేవి, సీవోలు ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘ సభ్యులు, పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, నాయకులు కుడిపూడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి చెల్లుబోయిన వేణు



పాణింగపల్లిలో సచివాలయ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి వేణుగోపాలకృష్ణ

కె.గంగవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని పాణింగపల్లిలో శనివారం సుమారు రూ.కోటి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తొలుత గ్రామంలో సుమారు రూ.30 లక్షలతో నిర్మించే సొసైటీ భవనానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతన సచివాలయ భవనాన్ని శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో సుమారు రూ.10 లక్షలతో నిర్మించే నూతన కల్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. గడపగడపకు మన ప్రభుత్వానికి సంబంధించి సుమారు రూ.20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీని, స్మశాన అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు నాడు–నేడు పథకం ద్వారా మంజూరైన రూ.15 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతన సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ ఏదిఏమైనా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఇవేమి కనపడకపోవడం దురదృష్టకరమని లేనిపోని స్టేట్‌మెంట్లతో ప్రతిపక్ష పార్టీలు ఉనికి కోసం పడరానిపాట్లు పడుతున్నారని విమర్శించారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, సర్పంచ్ చీకట్ల సునీత, ఎంపీపీ పంపన నాగమణి, వైస్ ఎంపీపీ నీతిపూడి మధుబాల, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, సొసైటీ అధ్యక్షులు వైట్ల అచ్యుత రామప్రసాద్, సచివాలయ మండల కన్వీనర్ తోకల శ్రీను, మండల పరిషత్ విప్ కొప్పిశెట్టి లక్ష్మణ్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- పల్లిపాలెంలో గడప గడపకూ..

కాజులూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి లబ్ధిదారు ఇంటికీ సంక్షేమపథకాలు అందుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని పల్లిపాలెంలో మంత్రి వేణు రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వలంటీర్లు, కార్యకర్తలతో ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. గ్రామానికి వచ్చిన మంత్రి వేణుకు స్థానిక మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ గత పాలనలో అరకొరగా వచ్చే ప్రభుత్వ పథకాలు సైతం జన్మభూమి కమిటీ సిఫారసుల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే ఇచ్చేవారన్నారు. అయితే జగనన్న ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నీ పారదర్శకంగా అమలు చేస్తున్నారని పార్టీలు, వర్గ విభేదాలకు తావివ్వకుండా వలంటీర్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ నేరుగా అందిస్తున్నారన్నారు. మహిళల అభివృద్ధికి గతంలో ఎన్నడే లేని విధంగా సీఎం జగనన్న కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, అమ్మ ఒడి, సున్నావడ్డీ తదితర పథకాల ద్వారా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకుంటూ కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని మంత్రి వేణుగోపాలకృష్ణ మహిళలకు సూచించారు. భారతదేశం మొత్తం మీద ఇంత భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. సగటున ప్రతి కుటుంబానికి వివిధ పథకాల ద్వారా రూ.లక్ష నుంచి మూడు లక్షల వరకూ లబ్ధి చేకూరుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని పథకాలను పొందగలుగుతారన్నారు. పలు స్థానిక సమస్యలను ప్రజలు మంత్రి వేణుగోపాలకృష్ణ దృష్టికి తీసుకురాగా వాటిపై ఆరాతీసి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ముందుగా జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా పల్లిపాలెం, నామవానిపాలెం గ్రామాలకు రూ.2.96 కోట్లతో తాగునీరు అందించే పైపులైను, బోరు ఏర్పాట్లకు కుయ్యేరులో మంత్రి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి, మురళి, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, పార్టీ మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు, పార్టీ నాయకులు రాయుడు విజయభాస్కరరావు, వర్రే రాము, దంగేటి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ కుళాయిల సంఖ్యను పెంచాలి

కాజులూరు: గ్రామంలో పబ్లిక్ కుళాయిల సంఖ్యను పెంచేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అండ్రంగి మాజీ ఎంపీటీసీ చింతపల్లి సాయిఈశ్వరరావు తదితరులు కోరుతున్నారు. శనివారం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో పబ్లిక్ కుళాయిలు సంఖ్య తక్కువగా ఉందన్నారు. వీటి ద్వారా సరిపడినంత తాగునీరు విడుదల కాకపోవటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా శివారు గ్రామాలైన బీసీ పేట, ఎస్సీ పేటలో నీట ఎద్దడి మరింత ఎక్కువగా ఉందన్నారు. గ్రామంలో గతంలో అక్కడక్కడా ఉండే చేతిపంపులు, మంచినీటి బావులు శిథిలమయ్యాయని ప్రస్తుతం ప్రజలకు కుళాయిల ద్వారా వచ్చే తాగునీరు తప్ప మరో ప్రత్యామ్నాయ అవకాశాలు లేవన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

పిలక దశలో వరి

- క్లస్టర్ పరిధిలో 1.01 లక్షల ఎకరాల్లో సాగు
- ఈ దశలో పురుగుమందులు వాడొద్దని వ్యవసాయ శాఖ సూచన



రాయవరంలో కలుపు తీస్తున్న కూలీలు

రాయవరం: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచీ అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. ఖరీఫ్ సాగుకు వాతావరణం అనుకూలించడంతో ఇంచుమించుగా సకాలంలోనే వరినాట్లు పూర్తయ్యాయి. గతేడాది మాదిరిగానే ఈ ఖరీఫ్‌లో కూడా మంచి దిగుబడులు సాధిద్దామన్న ఆశతో రైతులు సేద్యం చేస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ ఆశాజనకంగానే ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

క్లస్టర్ పరిధిలో..

మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాలల్లో 1.01 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో స్వర్ణ రకాన్ని 85 శాతం, ఎంటీయు 1061 (ఇంద్ర), రబీలో విత్తనాలను సిద్ధం చేసుకోవడంలో భాగంగా ఎంటీయూ 3626 (బొండాలు), ఎంటీయూ 1112, 1064, 1269, బీపీటీ 5204 తదితర రకాలను 15 శాతం రైతులు సాగు చేస్తున్నారు. ముందుగానే బోరులపై వరి నారుమడులను సిద్ధం చేసుకున్న రైతులు ముందుగా వరినాట్లు వేసుకున్న పొలాలు ప్రస్తుతం దుబ్బు కట్టే దశలో ఉన్నాయి. మిగిలిన పంట పిలక దశలో ఉంది.

కలుపు తీతల్లో రైతులు బిజీ..

రైతులు వరిపైరులో కలుపు తీతల్లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం వరి పంట దుబ్బు కట్టే దశ దాటి చిరు పొట్ట దశకు చేరుకుంటున్నాయి. ఆలస్యంగా ఊడ్చిన పొలాల్లో వరి దుబ్బు కట్టే దశలో ఉంది. అన్నిచోట్లా రైతులు కలుపుతీతలు తీసే పనిలో నిమగ్నమై ఉన్నారు. కలుపుతీతకు ఇప్పటికే పలువురు రైతులు కలుపు నివారణ మందులను వాడుతున్నారు. అధికంగా కలుపు ఉన్న పంట చేలల్లో రైతులు కూలీలతో కలుపును తీయిస్తున్నారు. కలుపు ఎక్కువగా ఉంటే వేసిన ఎరువులు అక్కరకు రావనే ఉద్దేశంతో రైతులు కలుపుతీతకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

రైతులు పాటించాల్సిన సూచనలివే..



కొప్పిశెట్టి ప్రభాకర్

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తగిన సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి కొప్పిశెట్టి ప్రభాకర్ సూచిస్తున్నారు. మొదటి దఫా ఎరువులు వేసేటప్పుడు ఎకరానికి 15–20 కేజీల పొటాష్ వాడాలి. చిరు పొట్ట దశలో పొటాష్ వేయడం వలన మొక్కకు ధృఢత్వం పెరగడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తితో పాటు గింజ నాణ్యత పెరుగుతుంది. తొలకరి సీజన్‌లో ఊడ్చిన 35 రోజుల వరకు పురుగు మందులు వాడకూడదు. పిలకల దశలో హాని చేసే పురుగులు నష్టపరిచే స్థాయిని మించి ఉంటే తప్ప పురుగు మందులు వాడరాదు. వరికి పునరుత్పత్తి శక్తి ఉండడం వలన కొన్ని పిలకలు పోయినా తిరిగి పిలకలు తొడుగుతుంది. 35 రోజుల పాటు పురుగు మందులు వాడక పోవడం వలన మిత్ర పురుగులు పెరిగి పంటకు రక్షణగా నిలుస్తాయి. అదే సమయంలో రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. పురుగు మందులు ఇష్టానుసారం వాడితే మిత్ర పురుగులు నశించి శత్రు పురుగులు పెరిగి పంటకు నష్టం కలిగిస్తాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి. ముఖ్యంగా నత్రజని ఎరువును వాడకూడదు. నత్రజని ఎరువును వాడడం వలన వరి అధికంగా పెరిగి, పంటకు చేతికి వచ్చే దశలో నేలనంటే అవకాశముంది.

రైతుల కోసం రూల్స్‌ను లెక్కచేయను

- ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారమే ముఖ్యం
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- జెడ్.మేడపాడులో సన్మానం



జెడ్. మేడపాడులో ఎమ్మెల్సీ తోటను సత్కరిస్తున్న రైతులు

మండపేట: రైతు ప్రయోజనాల కోసం అవసరమైతే నిబంధనలను కూడా లెక్క చేయనని, ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను పని చేస్తానని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. రైతు సమస్యలను ఏనాడూ పట్టించుకోని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలతో అడ్డుకోవాలని చూస్తున్నారని మండి పడ్డారు. జెడ్.మేడపాడులో పుంత రోడ్లను అభివృద్ధి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆ గ్రామ రైతులు శనివారం ఎమ్మెల్సీ తోటను గ్రామ సచివాలయంలో ఘనంగా సత్కరించారు. ఆయనకు వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తోరం శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు దేవు ప్రసాద్‌నాయుడు, కేశవస్వామి దేవస్థానం చైర్మన్ తోరం పెదకాపులు తీన్‌మార్ వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ద్వారపూడి, కేశవరం గ్రామాల్లో రూ.కోట్ల విలువైన గ్రావెల్‌ను కొల్లగొట్టి తన లే –అవుట్లు నింపుకున్న ఎమ్మెల్యే వేగుళ్ల రైతు సమస్యలను ఏనాడూ పట్టించుకున్నది లేదన్నారు. తాము పుంత రోడ్లను అభివృద్ధి చేస్తుంటే తప్పుడు ఫిర్యాదులతో అడ్డుకోవాలని చూశారన్నారు. ఆరోపణలు చేయడం కాదని కేశవరం నడిబొడ్డుకు వస్తే అవినీతి జరిగిందో? పుంతరోడ్ల అభివృద్ధి జరిగిందో రైతులే చెబుతారని హితవు పలికారు. జెడ్.మేడపాడులో పంచాయతీ స్థలాన్ని, కాలువను కబ్జా చేసి టీడీపీ నాయకుడు లే అవుట్ వేశారన్నారు. దీనిపై అక్కడి టీడీపీ నాయకులు, రైతులు వచ్చి చెప్పినా ఎమ్మెల్యే వేగుళ్ల కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తోట విమర్శించారు. అదే సమస్యను తాను పరిష్కరించి రైతుల సాగునీటికి ఇబ్బంది లేకుండా చేశానని ఎమ్మెల్సీ తోట వివరించారు. టీడీపీ సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోట చొరవతో గ్రామంలో పుంత రోడ్లు అభివృద్ధి చెందాయని, గ్రామంలో పలు సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు.

కుళాయి కనెక్షన్ పనులకు భూమిపూజ

అనంతరం జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.25 లక్షల వ్యయంతో జె.మేడపాడు గ్రామంలో ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్సీ తోట భూమి పూజ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, ఎంపీపీ వుండమట్ల శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు గజ్జి వెంకటరమణ, పసుమర్తి నాగబాబు, పార్టీ రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, ద్వారపూడి సర్పంచ్ ఈతకోటి కిన్నెర, ఉప సర్పంచ్ తులా శేషారావు, సొసైటీ చైర్మన్ తులా శ్రీరంగారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దంతులూరి శ్రీరామవర్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ భవనం ప్రారంభం



వేగాయమ్మపేటలో గ్రామ సచివాలయం శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి వేణు

రామచంద్రపురం రూరల్: గాంధీ చెప్పిన గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ నిజం చేసి చూపించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని వేగాయమ్మపేటలో గ్రామ సచివాలయ నూతన భవనాన్ని మంత్రి వేణు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ అంబటి తుకారం, ఎంపీపీ అంబటి భవాని, పీఏసీఎస్ చైర్మన్ మేకా జానకిరామయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గెద్దాడ సుబ్రహ్మణ్యం, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ భవనాలకు 2 ఎకరాలను అందించిన దాత మద్దిపూడి వీరన్న విగ్రహానికి పూలదండ వేసి నివాళి అర్పించిన అనంతరం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్ముని విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడతూ గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థల ద్వారా సీఎం జగన్ గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేశారన్నారు. ప్రభుత్వ సేవలతో పాటు ఆరోగ్య సేవలు సైతం ఈ రోజు రాష్ట్ర ప్రజలకు ఇంటి వద్దే లభించేలా సీఎం పాలనలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో వేగాయమ్మపేట గ్రామానికి రూ.5.16 కోట్లతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నవరత్నాల్లో భాగంగా రూ.27 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందాయన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రజలే తిప్పికొట్టాలని మంత్రి వేణు కోరారు. కార్యక్రమంలో మంత్రి వేణు తనయుడు చెల్లుబోయిన నరేన్, నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు నరాల ఏడుకొండలు, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, రామచంద్రపురం మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ ఎంపీపీ శాకా చంద్రశేఖరసూర్యప్రకాశ్(బాబీ), ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీల చైర్మన్‌లు, ఎస్సీ, బీసీ సంఘాల పెద్దలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వలంటీర్ల భర్తీకి ఇంటర్వ్యూలు


రామచంద్రపురం రూరల్: మండలంలోని ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి ఈ నెల 29న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.షెలత్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నాయిపేట-1, చోడవరం-1, తాళ్లపాలం-3, ఉట్రుమిల్లి-1, వెంకటాయపాలెం-1, యనమదల-1 వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 29న ఉదయం 10.30కు సంబంధించిన పత్రాలతో హాజరు కావలసిందిగా సూచించారు.

విద్యుత్ సర్వీసులకు ఆధార్ తప్పనిసరి

రామచంద్రపురం: విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసులకు ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని ఏఈపీడీసీఎల్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయానంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రపురం అర్బన్, రూరల్, కె.గంగవరం, కపిలేశ్వరపురం, మండపేట అర్బన్, రూరల్, రాయవరం, ఆలమూరు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసు నంబర్లకు ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలన్నారు. ఈ ప్రక్రియ సంబంధిత మండల విద్యుత్ కార్యాలయాలు, ఈఆర్వో రామచంద్రపురం కార్యాలయం, విద్యుత్ లైన్‌మెన్లు, విద్యుత్ రెవెన్యూ, క్యాషియర్స్ వద్ద లేదా ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్‌లో గాని, ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా చెల్లించుకునే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

ఎస్‌వీఆర్ ఫౌండేషన్ సేవలు భేష్

- మదర్ థెరిసా జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం
- 75 యూనిట్ల రక్తం సేకరణ



ద్వారపూడిలో రక్తదాన శిబిరంలో వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, నాని తదితరులు

మండపేట: ఆపన్నులకు ద్వారపూడిలోని సుంకర వెంకటరమణ (ఎస్‌వీఆర్) ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏఎంసీ వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు అన్నారు. మదర్ థెరిసా జయంతిని శనివారం ఆ ఫౌండేషన్ చైర్మన్ సుంకర నాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారపూడి పీహెచ్‌సీ వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శ్రీనివాసరావు ప్రారంభించారు. థెరిసా విగ్రహానికి శ్రీనివాసరావు, నాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం ఫౌండేషన్ నెలకొల్పి విస్తృతంగా పేదలకు సేవ చేస్తున్న నానిని అభినందించారు. నాని మాట్లాడుతూ అభాగ్యులను అక్కున చేర్చుకుని తల్లిలా ఆదరించిన థెరిస్సా జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు. శిబిరంలో కాకినాడకు చెందిన రోటరీ బ్లడ్ బ్యాంక్, రాజమహేంద్రవరానికి చెందిన ధన్వంతరి బ్లడ్ బ్యాంకులు దాతల నుంచి 75 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. వైఎస్సార్ సీపీ నేత తొంటపు సత్తిబాబు, ఎస్‌వీఆర్ ఫౌండేషన్, మదర్ థెరిసా సేవాసంస్థ సభ్యులు గేదెల కిషోర్, పల్లా వాసు, యడ్ల రాజేష్, ఎన్ఎస్‌వీ ప్రసాద్, తిప్పాని అప్పన్న, పసగాడి శ్రీను, సాలాపు సత్యనారాయణ, చింతా శ్రీను పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేగుళ్ల

థెరిసా జయంతి సందర్భంగా పట్టణానికి చెందిన ఏకలవ్య సంఘం ఆధ్వర్యంలో రైతు బజారు వద్ద ఏర్పాటు చేసిన థెరిసా విగ్రహాన్ని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నేత దూలి జయరాజు, మోరంపూడి సుబ్రహ్మణ్యం, గాలింకి నాగేశ్వరరావు, అద్దంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో..

వికలాంగుల హక్కుల పోరాట సమితి పట్టణ శాఖ అధ్యక్షుడు గెద్దం సురేష్ ఆధ్వర్యంలో థెరిసా జయంతి వేడుకలు ఆ సంఘ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. థెరిసా విగ్రహానికి సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మానవత్వానికి మకుటం మదర్ థెరిసా

కపిలేశ్వరపురం: మానవత్వానికి మకుటంగా మదర్ థెరిసా వెలు గొందారని ఆమె జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. అంగర, కపిలేశ్వరపురం గ్రామాల్లో శనివారం థెరిసా విగ్రహాలకు ఆయా గ్రామాల యువకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు తిరునాతి వెంకటేశ్వరరావు, యర్రా వీరన్నబాబు, చీకట్ల గంగరాజు, మేడేపల్లి కొండ, బత్తిన శ్రీనివాస్ మాట్లాడుతూ థెరిసా సేవా కార్యక్రమాల తీరు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు.



మాచర హైస్కూల్లో దుప్పట్లు పంపిణీ చేస్తున్న విజయ్ మోహన్

మాచర జెడ్పీ ఉన్నత పాఠశాలలో విజయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. నిర్వాహకులను హెచ్ఎం రమాదేవి, పీఎంసీ చైర్మన్ అరిగెల జానకీదేవి అభినందించారు. ట్రస్ట్ అధ్యక్షులు విజయ్‌మోహన్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలోని 20 ఉన్నత పాఠశాలల్లో 2014 నుంచి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ట్రస్టు సభ్యులు శివచైతన్య, సుంకరసాయి, మంతెన హేమంత్, రాకేష్, మనోజ్ పాల్గొన్నారు.